


నేడు నగరంలో విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: ట్రాన్స్‌ఫార్మర్ల మార్పు, తదితర మరమ్మతుల వల్ల గురువారం నగరంలోని పలు ప్రాంతాలలో తిరుగుతూ మరమ్మతులు చేపట్టడం వల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు ఏపీఎస్పీడీసీఎల్ ఈఈ చంద్రశేఖర్ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీఎస్పీడీసీఎల్ తిరుపతి పరిధిలోని 33/11 కెవి అలిపిరి, ఇస్కాన్ సబ్ స్టేషన్‌లోని శాంతి నగర్, రామచంద్ర నగర్, తిరుమల బైపాస్ రోడ్డు, పరిసర ప్రాంతాలలో 11 కెవి లైన్లు, ఎల్‌టి లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల, ట్రీ కటింగ్‌లో విద్యుత్ లైన్లకు ఆటంకం కలిగించే చెట్లను తొలగించనున్నారు. వీటి నిర్వహణ నేపథ్యంలో 21వ తేదీ గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని వారు తెలిపారు. వినియోగదారులు ఈ అంతరాయన్ని గమనించి సహకరించాలని కోరారు.



శెట్టిపల్లి భూ సమస్యలు
పరిష్కరించండి: కలెక్టర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: శెట్టిపల్లి భూ సమస్యలను సంబంధిత అధికారులు త్వరిత గతిన పరిష్కరించాలని కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్‌తో కలిసి శెట్టిపల్లి భూ సమస్యలపై బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శెట్టిపల్లి భూ సమస్యలకు పరిష్కారం చూపి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పూర్తి చేయాలన్నారు. శెట్టిపల్లి లబ్ధిదారులకు ఎంత మందికి భూములు కేటాయించాలో లేఔట్ మ్యాప్ రూపొందించి వాటిని సంబంధిత అధికారులకు అందజేయాలని ఆదేశించారు. శెట్టిపల్లి ప్రజల సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులు సమన్వయం చేసుకొని కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగర పాలక మున్సిపల్ కమిషనర్ మౌర్య, తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్, జిల్లా సర్వే అధికారి అరుణ్ కుమార్, తహశీల్దార్ భాగ్యలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ అశోక్ కుమార్ పాల్గొన్నారు.

మూగబోతున్న.. పసి మనసులు..



సెల్‌ఫోన్లలో ఆటలు... ల్యాప్‌టాప్‌లో వీడియోలను నిర్విరామంగా చూస్తున్న చిన్నారులకు కళ్లతోపాటు పదజాలాలు దెబ్బతింటోంది. కళ్ల సహజరంగులను గుర్తించడమేకాదు గనంగా... గలగల మాట్లాడే చిన్నారులు మాట్లాడటంలో వెనుకబడుతున్నారు.

పూతలపట్టు మండల కేంద్రంలో చింటూ రెండేళ్ల వయసులో గలగల మాట్లాడుతూ ఆకట్టుకునేవాడు. తరువాత ఎవరితోనూ మాట్లాడకపోవడంతో పలుకుల్లో తేడాలు కనిపిస్తున్నాయి.. అర్థం కాని భాషతో జగ్గరగా అరవడం మొదలుపెట్టాడు. వైద్యులకు చూపిస్తే స్మార్ట్ ఫోన్‌కు అలవాటు పడి అది తీవ్ర రూపం దాల్చడమే కారణమని గుర్తించారు.

ప్రజాశక్తి - పూతలపట్టు: భాష నైపుణ్యాలవృద్ధికి డిజిటల్ తెరని అవరోధం. అభంశుభం తెలియని చిన్నారులు స్మార్ట్ ఫోన్లు అలవాటు పడి తెలిసీ తెలియని వయసులోనే వివిధ మానసిక వ్యాధుల బారిన పడుతున్నారు. పిల్లలు ఏడవకుండా ఉండడానికి తల్లిదండ్రులు ఫోన్లను ఇచ్చి అలవాటు చేస్తున్నారు. దీనికి అలవాటు పడిన చాలామంది పిల్లలు ఇల్లు వదిలి బయటకు రాక గృహాలకే పరిమితమవుతున్నారు. దీంతో మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లలు ఫోన్లు చూడడాన్ని, ఆపరేటింగ్ విధానాన్ని చూసి ఆనందిస్తున్నారే తప్ప ఇందువల్ల కలిగే అనర్థాలను చాలావరకు గుర్తించడం లేదు. ఆకులు కాలాక చేతులు పట్టుకునే విధంగా పిల్లల పరిస్థితి తీవ్రరూపం దాల్చాక ఆస్పత్రి వైపు పరుగులు తీస్తున్నారు. అప్పటికే జరగాల్సిన నష్టమంతా జరిగి పోతుంది. కొందరైతే మానసిక స్థిమితం కోల్పోవాల్సి వస్తుంది. పిల్లల పరిస్థితులకు తల్లిదండ్రులే కారణ మని వైద్యులు అంటున్నారు.

పద సంపద తక్కువ..

గతంలో అమ్మమ్మలు, నాయనమ్మలు ముచ్చట్లతో మాటలు నేర్పేవారు ప్రస్తుతం తల్లిదండ్రులు ఇద్దరు ఏదో ఒక పనిలో నిమగ్నం అవడంతో పిల్లలకు ఫోన్లు, ట్యాబులను ఇచ్చేస్తున్నారు. వారికి అతుక్కుపోతున్న పిల్లల్లో భాష నైపుణ్యాలు దెబ్బతింటున్నాయి. సెల్‌ఫోన్లు అధికంగా చూసే వారిలోనే పద సంపద తక్కువగా ఉందని వైద్యులు చెబుతున్నారు. కొందరైతే పూర్తిగా మాటలు కోల్పోయిన సందర్భాలు కూడా కనిపిస్తున్నాయి.

భాష మనుగుడకే ప్రమాదం...

గత ఏడాది విద్యాశాఖ చేపట్టిన లిప్ ఎస్సీఈఆర్టీ కార్యక్రమంలో విద్యార్థులు పదాలు పలకడానికి ఇబ్బంది పడడం గుర్తించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన రాష్ట్ర ఆరోగ్యస్వస్థ కార్యక్రమంలోని ఫలితాలు సైతం దీన్ని రుజువు చేస్తున్నాయి. చిన్నారులకు డిజిటల్ తెర వ్యసనంగా మారడంతో మూలమైన భాష కోల్పోయే ప్రమాదం వుంది. ఈ సమస్య ఇప్పుడిప్పుడే జటిలమవుతోందని ఆందోళన వ్యక్తం అవుతుంది. దీన్ని తల్లిదండ్రులు గ్రహించి పిల్లలను తెరకు దూరం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

తల్లిదండ్రుల తప్పిదంతోనే..

పిల్లల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుతోంది తల్లిదండ్రులే. ఫోన్లకు అలవాటైనా పిల్లల్లో భాష నైపుణ్యాలు పెరగవు. సమస్యను మొదటి స్థాయిలోనే గుర్తిస్తే సమస్య త్వరగా నివారించవచ్చు ..ఇలాంటివారు తమకు కావాల్సింది దక్కనప్పుడు తమ భావాన్ని కొరకడం, కొట్టడం, తలబాదుకోవడం, వస్తువులు విసిరేయడం వంటివి చేస్తుంటారు. ఇటువంటి వారికి వెంటనే వైద్యులను సంప్రదించాలి.

- ప్రియాంక, పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు.



పోలీసులు సీజ్ చేసిన ఇసుక అక్రమ రవాణా ట్రాక్టర్లు

ఇసుక ట్రాక్టర్లు సీజ్

ప్రజాశక్తి- బుచ్చినాయుడుకండ్రిగ:

ఇసుకను అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక, మూడు ఖాళీ ట్రాక్టర్లను ఎస్ఐ విశ్వనాథనాయుడు బుధవారం పట్టుకుని సీజ్ చేశారు. మండలంలోని కాళంగి నది నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తుండా ఈ ట్రాక్టర్లను బుచ్చినాయుడుకండ్రిగ సీఐ తిమ్మయ్య ఆధ్వర్యంలో పట్టుకుని సీజ్ చేశామని ఎస్ఐ విశ్వనాథనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ కాళంగినదిలో ఇసుక రీచ్ లేదని, నది నుండి ఇసుకను తరలించటం చట్టరీత్యా నేరమని తెలిపారు. ట్రాక్టర్ల యాజమానులు ఇసుకను ఇతర మండలాలకు తరలించ కూడదని, మండలంలోని ప్రజల అవసరాలకు మాత్రమే వాడుకోవాలని తెలిపారు. కొందరు ఇసుకను అక్రమంగా తరలించి వ్యాపారం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వారిపై చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ చైర్మన్ టి.శివ శంకర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

దళిత పారిశ్రామికవేత్తలకు
చేయూతనివ్వండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:

శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిధిలో దళిత ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు అందించాలని డిపిఎఫ్ (దళిత బహుజన ఫ్రంట్) నాయకుడు నత్తం హరిబాబు కోరారు . విజయవాడలోని మాకినేని భవన్ లో బుధవారం నూతన ఔత్సాహిక పారిశ్రామికవేత్తల ప్రోత్సాహక సదస్సు దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇండస్ట్రియల్ డెవలప్ మెంట్ చైర్మన్ డేగల ప్రభాకర్, ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎం ఈ కార్పొరేషన్ చైర్మన్ టి.శివ శంకర్ లు పాల్గొన్నారు . ఈ సందర్భంగా నత్తం హరిబాబు చైర్మన్ లను మర్యాదపూర్వ కలిసి దుశ్శాలువా కప్పి , తిరుమల లడ్డూ ప్రసాదాలు అందించారు. అనంతరం హరిబాబు మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిశ్రమలకు అనువైన ప్రాంతమని తెలిపారు . ఈ ప్రాంతంలోని నూతన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహమందించి దళితుల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

నూతన విద్యా విధానాన్ని పకడ్బందీగా అమలు చేయండి

వృత్తి నైపుణ్య శిక్షణా తరగతుల్లో డీఈవో కెవిఎన్ కుమార్

ప్రజాశక్తి -రామచంద్రాపురం: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులలో విజ్ఞానాభివృద్ధి, నైపుణ్యతలను పెంపొందించాలని తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి కె వి ఎన్ కుమార్ అన్నారు. మండలంలోని సి రామాపురం సమీపంలోని మేడ్జె స్కూల్ ఆవరణలో ఎఫ్ఎల్ఎన్ ప్రాంతీయ శిక్షణ కేంద్రాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించడానికి ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ) శిక్షణ ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. జాతీయ నూతన విద్యా విధానం2020ని పాఠశాలలో పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. జాతీయ విద్యా విధానంలో మార్పులపై భవిష్యత్తులో విస్తృతంగా శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. ఈ శిక్షణ వల్ల ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవచ్చున్నారు. తిరుపతి, నెల్లూరు, అన్నమయ్య జిల్లాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్‌కు ఆరు రోజులపాటు రెసిడెన్షియల్ ట్రైనింగ్ ప్రోగ్రాంను ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో ఎనిమిది మంది రిసోర్స్ పర్సన్స్ ద్వారా 200 మందికి శిక్షణ ఇస్తున్నట్లు పాఠశాల విద్య అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శివ శంకరయ్య తెలిపారు. ఈ శిక్షణా తరగతులు ఈ నెల 18వ తేదీ ప్రారంభమై 23వ తేదీ వరకు నిర్వహిస్తామన్నారు. ఈ శిక్షణలో స్కూల్ లీడర్షిప్, నిధుల వినియోగం, రికార్డుల నిర్వహణ, విద్య, మెరుగైన విద్యా బోధన వంటి అంశాలపై శిక్షణ అందిస్తున్నట్లు వివరించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఉపాధ్యాయులు పాఠశాలల్లో అమలు చేసేలా చూడాలన్నారు. ఉపాధ్యాయు లు నాయకత్వ లక్షణాలను పాటిస్తూ విద్యార్థుల్లోనూ క్రమశిక్షణ పెంపొందిపచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ మధు, చంద్రగిరి ఎంఈఓ భాస్కర్ బాబు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఈవో కెవిఎన్‌కుమార్

రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ కార్యాలయం ప్రారంభం



రైల్వే ప్రొటెక్షన్ ఫోర్సు కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని రైల్వే స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన రైల్వే ప్రొటెక్షన్ ఫోర్సు కార్యాలయాన్ని బుధవారం సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజరు అరుణ్ కుమార్ జైన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక రైల్వే స్టేషన్‌కు వచ్చిన ఆయనకు రైల్వే అధికారులు ఘనస్వాగతం పలికారు. రైల్వే స్టేషన్‌లో ఉన్న బుకింగ్ కౌంటర్‌ను జీఎం పరిశీలించారు. బుకింగ్ కౌంటర్‌కు సంబంధించిన వివరాలను చీఫ్ కమర్షియల్ సూపర్ వైజర్ ఆరేటి వెంకటేశ్వర్లు సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్‌కు వివరించారు. అనంతరం స్టేషన్‌ను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఆవరణలో మొక్కలు నాటారు. ప్లాట్ ఫారాలు పరిశుభ్రంగా ఉండేలా స్థానిక అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని సూచించారు. అనంతరం రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ.. నూతన కార్యాలయాన్ని ప్రారంభించామన్నారు. ప్రయాణికులకు మెరుగైన వసతులు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఐజి అరోమా సింగ్ ఠాగూర్, డీఆర్ఎం నారేంద్ర పాటేల్, అధికారులు మధుసూదన్ రావు, చీఫ్ కమర్షియల్ సూపర్ వైజర్ ఆరేటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సమర్ధవంతంగా నిర్వహించండి

చెత్త నిర్వహణ కేంద్రాల నిర్వహణపై కమిషనర్ ఆదేశం

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: తిరుపతి నగరంలో ఉత్పత్తి అయ్యే చెత్తను నిర్వహణ కోసం తూకివాకం వద్ద ఏర్పాటు చేసిన కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్ మౌర్య అధికారులను ఆదేశించారు. తూకివాకం వద్ద ఉన్న తడి, పొడి చెత్త నిర్వహణ, హోటల్స్ వేస్ట్‌తో గ్యాస్ తయారీ కేంద్రం, భవన నిర్మాణ వ్యర్థాల నిర్వహణ కేంద్రాల నిర్వహణపై బుధవారం సంబంధిత అధికారులతో నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఇంటింటి వద్ద నుండి తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలన్నారు. తద్వారా చెత్త నిర్వహణ సులభతరం అవుతుందన్నారు. తూకివాకం వద్ద ఏర్పాటు చేసిన ప్లాంట్ల ను సమర్ధవంతంగా వినియోగించాలని సూచించారు. అన్ని ప్లాంట్లు 100 శాతం నిర్వహణలో ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. మురుగునీటి శుద్ధి కేంద్రం నీటి సాంద్రతను తిరుపతి ఐఐటి ఆధ్వర్యంలో పరీక్షలు చేయించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య , సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాం సుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసికుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపి మాహాపాత్ర, డిఈలు, ఏసిపిలు, శానిటరీ సూపర్ వైజర్లు పాల్గొన్నారు.



రచయిత రాసాని నవలలను ఆవిష్కరిస్తున్న రిజిస్ట్రారు భూపతినాయుడు

సామాజిక నేపథ్య రచయిత రాసాని

రాసాని నవలల ఆవిష్కరణలో ఎస్‌వియూ రిజిస్ట్రారు

ప్రజాశక్తి - క్యాంపస్ :

నేటి ఆధునిక సమాజంలోని సామాజిక స్పృహలు, నేపథ్య గాథల గురించి వివరించే గొప్ప రచయిత రాసాని వెంకట రామయ్య అని ఎస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతి నాయుడు పేర్కొన్నా రు. డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అఫైర్స్ కోఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్ అధ్యక్షతన ఎస్వీయూ సెనేట్ హాలులో రాసాని నవలల ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ కథ, నవల, నాటక రచయిత డాక్టరు విఆర్‌రాసాని తన రచనలతో సమాజాన్ని ప్రభావితం చేసే వ్యక్తి అని కొనియాడారు. రచయిత రాసాని తెలుగు సాహిత్యంలో పట్టించుకోని, ఎవరిదృష్టిలోనూ పడని అరుదైన అంశాల్ని కథలుగా, నవలలుగా, నాటకాలుగా మలిచే విశిష్ట రచయితని అన్నారు. మహిళా వర్సిటీ తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ బి యువశ్రీ రక్తచందనంపై సమీక్షిస్తూ శేషాచలం కొండల్లో నిత్యమూ స్వేచ్ఛగా సాగిపోతున్న ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంతో విభిన్న శైలితో రాసిన నవల రక్తచందనం అన్నారు. నవలలోని కథ వస్తువు వివరిస్తూ స్మగ్లింగ్‌లో బడాబాబులు యథేచ్ఛగా తప్పించుకుని నిర్విఘ్నంగా దుంగలు వ్యాపారం సాగిస్తుంటే అడవులపై ఆధారపడి జీవించే అమాయకపు జనం ఎలా బలైపోతున్నారనేది ఈ నవల సారాంశం అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్వాలు అమరేంద్ర, ఆచార్యులు మేడిపల్లి రవికుమార్, తలారి నాధముని, బాలాజీ, కృష్ణస్వామిరాజు, మౌని, మిమిక్రీ విజయకుమార్, వి.షణ్ముగం, విశ్వనాథం, తిరుపతి ఆకాశవాణి డైరెక్టర్ కృష్ణమోహన్, విశ్రాంత డిఎస్పీ నంజుండప్ప, కళాకారుడు రాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు నైపుణ్యంతో జీవనం సాధ్యం : విసి

ప్రజాశక్తి - క్యాంపస్ : విద్యార్థులకు నైపుణ్యంతో జీవనం సాధ్యమవుతుందని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం విసి ఆచార్య వి ఉమ పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఓరియంటేషన్ ప్రోగ్రాం సావేరి అతిథి గృహంలో బుధవారం ముగిసింది. నూతన విద్యార్థినులకు వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ రూపొందించిన 10 లైఫ్ స్కిల్స్ పై శిక్షణ నిర్వహించారు. ఈ లైఫ్ స్కిల్స్ సెల్ఫ్ అవేర్నెస్ ఎంపతి కమ్యూనికేషన్ స్కిల్స్ ఇంటర్ పర్సనల్ రిలేషన్స్ ప్రాబ్లమ్ సాల్వింగ్ డెసిషన్ మేకింగ్, క్రియేటివిటీ క్రిటికల్ థింకింగ్, కోపింగ్ విత్ స్ట్రెస్ అండ్ ఎమోషన్‌లపై వివరించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ జీవితంలో ఈ లైఫ్ స్కిల్స్ ని ఎలా ఇంప్లిమెంట్ చేసి, ప్రతిరోజు వచ్చే సమస్యలను , పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలి? ఎలా ఎదగాలి? మంచి కెరీర్‌ని ఎలా ప్లాన్ చేసుకోవాలి? అని వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రారు ఆచార్య రజనీ, డైరెక్టరేట్ అఫ్ అడ్మిషన్స్ ప్రొఫెసర్ సువర్ణలత దేవి, డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ జై కాత్యాయని, పబ్లిక్ రిలేషనల్ ఆఫీసర్ డాక్టరు శ్రీరజని, విద్యార్థినులు పాల్గొన్నారు.



ఓరియంటేషన్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు

హోంగార్డుల సేవలు అభినందనీయం

కర్నూలు రీజినల్ హోంగార్డు కమాండెంట్ మహేష్ కుమార్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: పోలీసు శాఖలో హోంగార్డుల సేవలు అభినందనీయమని కర్నూలు రీజినల్ హోంగార్డు కమాండెంట్ మహేష్ కుమార్ అన్నారు. ఎస్పి యల్ సుబ్బరాయుడు సూచనల మేరకు రాయలసీమ రీజినల్ హోంగార్డ్స్ కమాండెంట్ యం మహేష్ కుమార్ హోంగార్డ్ దర్బారు నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ.. ఎస్పి హోంగార్డుల సంక్షేమానికి ఎనలేని కృషి చేస్తున్నారని, వారి సమస్యలు ఎస్పి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. పోలీస్ శాఖలో హోంగార్డుల సేవలు అభినందనీయమని, క్రమ శిక్షణతో విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ మంచి పేరు తీసుకురావాలని, హోంగార్డుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు ప్రతి ఒక్కరూ కచ్చితంగా హెల్మెట్ ధరించి వెళుతున్నప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. కుటుంబాల గురించి ఆలోచించాలన్నారు. ఇన్సూరెన్స్ (బీమా) చేసుకోవాలని, సంవత్సరానికి ఒకసారి మెడికల్ చెకప్ చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. హోంగార్డుల విధులు సవాళ్లతో కూడుకున్నవేనని, ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని అప్పుడే సమర్థవంతంగా విధులు నిర్వర్తించడానికి వీలవుతుందన్నారు. నైపుణ్యాన్ని బాగా మెరుగుపరు చుకోవాలని సూచించారు. డ్రిల్, కవాతు, ప్రముఖుల బందోబస్తు, ట్రాఫిక్ తదితర విధులు మరింత సమర్థవంతంగా ఎలా నిర్వహించవచ్చో దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ చిరంజీవి, ఏఆర్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ఎస్ పోతల రాజు, సబ్ డివిజన్ హోంగార్డ్స్ ఇన్‌ఛార్జిలు ప్రేమానంద, శేఖర్, డీఎస్పీ రైటర్ అనంతరావు, ఆర్ఐ రైటర్ సతీష్, హోంగార్డ్స్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కర్నూలు రీజినల్ హోంగార్డు కమాండెంట్ మహేష్‌కుమార్

టిడిఆర్ బాండ్ల అవినీతిపై విచారణ జరపాలి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి -తిరుపతి టౌన్:

టిడిఆర్ బాండ్ల అవినీతిపై విచారణ జరిపించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పేర్కొన్నారు. తిరుమల బాలాజీ నగర్ లో పెండింగ్ లో ఉన్న ఇళ్లకు స్లాబ్ వేయించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. అసెంబ్లీ లో బుధవారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి హయాంలో బాలాజీ నగర్ వాసులకు ఇళ్ల స్లాబ్ వేయిస్తా మని హామీ ఇచ్చి కొన్ని ఇళ్లకు తన హయంలో వేయించారని ఆయన చెప్పారు. బాలాజీ నగర్ లో1136 ఇళ్లు ఉంటే ఇప్పటి వరకు 538 ఇళ్లకు మాత్రమే స్లాబ్ వేశారని మిగిలిన వాటికి స్లాబ్ వేసేందుకు చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లను ఆయన కోరారు. కాగా తిరుపతివాసులకు శ్రీవారి దర్శన భాగ్యాన్ని టిటిడి పాలకమండలి పునరుద్ధరించడం పట్ల సిఎం, డిప్యూటీ సీఎం, టిటిడి చైర్మన్ లకు ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వంలో ఇష్టారాజ్యంగా శ్రీవారి దర్శన టికెట్స్ అమ్ముకుని స్థానికులకు ఆన్న దర్శన వెసులుబాటును రద్దు చేసిందని సభ దృష్టికి తీసుకువచ్చారు. తిరుపతిలోని ఫ్లై ఓవర్ పేరు గరుడ వారధిగా తిరిగి పెట్టడం శుభపరిణామం అని ఆయన అన్నారు. తిరుపతిని గంజాయిరహిత నగరంగా తీర్చిదిద్దతామన్న హామీ పూర్తి స్థాయిలో జరిగేలా చూడాలని సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లని ఆయన కోరారు. గత ప్రభుత్వం లో మాస్టర్ ప్లాన్ రోడ్లు వేసి భారీగా అవినీతికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. టిడిఆర్ బాండ్ల జారిలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లను ఆయన కోరారు.

అమరా హాస్పిటల్‌లో అత్యాధునిక రక్తనిల్వ కేంద్రం ప్రారంభం



ప్రజాశక్తి- రేణిగుంట: తిరుపతిలోని అమరా హాస్పిటల్లో బ్లడ్ సెంటరును ఛైర్మన్ డాక్టర్ ప్రసాద్ గౌరినేని, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రమాదేవి గౌరినేని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమాదేవి గౌరినేని రక్తదానం చేశారు. కొత్త బ్లడ్ బ్యాంకులో అధునాతన సాంకేతికత, రక్త సేకరణ, పరీక్ష, ప్రాసెసింగ్, నిల్వ సౌకర్యాలు ఉన్నాయి. హోల్ బ్లడ్, ప్యాక్డ్ సెల్స్, సెలైన్ వాష్డ్ ఆర్బిసి, ఫ్రెష్ ఫ్రొజెన్ ప్లాస్మా, క్రియోప్రెసిపిటేట్, ప్లేట్లెట్ రిచ్ ప్లాస్మా, ప్లేట్లెట్ లేట్ కాన్సంట్రేషన్, సింగిల్ వంటి అన్ని ఉత్పాదనలు డోనర్ ప్లేట్లెట్స్, సింగిల్ డోనర్ ప్లాస్మా రోగులకు అందుబాటులో ఉన్నాయి. 24 గంటలూ రోగులకు అందుబాటులో ఉండే ఈ నూతన రక్త నిల్వ కేంద్రాన్ని మంగళవారం ఉదయం అమరా హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ రమాదేవి సంప్రదాయబద్ధంగా ప్రారంభించి పూజలు చేశారు. ఈ రక్త కేంద్రం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకే కాకుండా ఇతర రక్తసంబంధిత ఉత్పత్తులు కావాలనుకునే వారందరికీ అందుబాటులో ఉంటుందన్నారు. ఈ నూతన రక్త కేంద్రం రోగులకు 24 గంటలూ తమ సేవలను అందిస్తుందని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం రక్త సంబంధిత ఉత్పత్తులు అవసరానికి అనుగుణంగా అందుబాటులో లేవని, అందువల్ల రక్తదాతలు పెద్దఎత్తున ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో, డాక్టర్ ప్రసాద్ గౌరినేని డైరెక్టర్, పీడియాట్రిక్ ఆర్థోపెడిక్ అండ్ డాక్టర్ రమాదేవి గౌరినేని, ఛైర్మన్, కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్, బ్లడ్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ శ్రీధర్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

స్వీయ రక్షణ పద్ధతులు పాటించాలి

మహిళాభివృద్ధి, జిల్లా బాలల రక్షణ అధికారి శివశంకర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదంతో విద్యార్థులు సామాజిక విషయాల పట్ల అవగాహన పెంచుకొని స్వీయ రక్షణ పద్ధతులు పాటించాలని, ఏదైనా సమస్యలు ఎదురైనప్పుడు కుటుంబం, పాఠశాల సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల సహకారంతో సమస్యలను పరిష్కరించుకోవాలని మహిళాభివృద్ధి, జిల్లా బాలల రక్షణ అధికారి శివశంకర్ పేర్కొన్నారు. బాలల హక్కుల వారోత్సవాల ముగింపు దినోత్సవం పురస్కరించుకొని మహిళాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, రాస్ సంస్థ ఆధ్వర్యంలో తిరుపతి మండలంలో మంగళం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో బాలల హక్కుల వారోత్సవాల ముగింపు దినాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. మహిళా భివృద్ధి, జిల్లా బాలల రక్షణ అధికారి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదంతో ప్రతి విద్యార్థి సామాజిక విషయాల పట్ల అవగాహన పెంచుకుని స్వీయ రక్షణ పద్ధతులు పాటించాలని, ఏదైనా సమస్యలు వస్తే కుటుంబం, పాఠశాల సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల సహకారంతో సమస్యలు పరిష్కరించుకోవాలని తెలిపారు. బాల్య వివాహం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూల నకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. తిరుపతి ఐసిడిఎస్ సూపర్ వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ పిల్లలు మొబైల్ వ్యసనానికి దూరంగా ఉండాలని అవసరం మేరకే మొబైల్ ఉపయోగించాలన్నారు. ప్రతి బాలిక బాగా చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిగమించాలని కోరారు. రాస్ ప్రాజెక్టు ఆఫీసర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, ఆపద సమయంలో టోల్ ఫ్రీ నెంబర్ 1098 ఫోన్ చేస్తే సంబంధిత శాఖలు బాధ్యత వహించి పిల్లలను బాలల సంక్షేమ శాఖలో హాజరు పరిచి వారి రక్షణ, సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ వాత్సల్య సిబ్బంది దేవయాని, కల్పన, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, రాస్ సిబ్బంది, అంగన్ వాడీ కార్యకర్తలు, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వైజాగ్, చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

- సమీక్షా సమావేశంలో కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: వైజాగ్, చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ డాక్టరు ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ ఛాంబర్‌లో బుధవారం జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి వైజాగ్, చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి పనులలో వివిధ పారిశ్రామిక వాడలకు కావలసిన నీటి సరఫరా, పైపులైన్ పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వైజాగ్, చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ (విసిఐసి) అభివృద్ధి పనులలో భాగంగా వివిధ పారిశ్రామిక వాడలకు కావలసిన నీటి సరఫరా పైపులైను పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, కాళహస్తి ఆర్ డి ఓ భాను ప్రకాష్ రెడ్డి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ వీర శేఖర్ రెడ్డి, డిప్యూటీ జోనల్ మేనేజర్ రాంబాబు పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం నాయకులు

సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - పిచ్చాటూరు: డిసెంబర్ 1,2వ తేదీలలో సత్యవేడులో నిర్వహిస్తున్న తిరుపతి జిల్లా సిపిఎం14వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సత్యవేడు నియోజకవర్గ బాధ్యులు దాసరి జనార్ధన్ కోరారు. పిచ్చాటూరులో సిపిఎం జిల్లా మహాసభలు జయప్రదం కోరుతూ బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి జనార్ధన్ మాట్లాడుతూ సత్యవేడు నియోజకవర్గంలో దళితులు గిరిజనులు వెనుకబడిన తరగతులు కార్మికులు రైతులు వ్యవసాయ కూలీల సమస్యలు చెరుకు రైతుల బకాయిలు జిల్లాలో ఉన్న రెండు ఫ్యాక్టరీలలో 60 కోట్ల రూపాయల వరకు బకాయిలు సాధన కోసం, వారి సమస్యలన్నిటిని మహాసభలో చర్చించి కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని భూ సమస్యలను పరిష్కారం కోసం, గ్రామీణ ఉపాధి హామీ సక్రమ అమలు కోసం, కార్మికులకు హక్కుల సాధనకు, వారికి కనీస వేతనాల సాధనకు డిసెంబర్లో జరిగే జిల్లా మహాసభలో కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న సిపిఎంని నియోజకవర్గంలోని ప్రజలందరూ బలపరిచి ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వెంకటేష్, మండల కార్యదర్శి రామచంద్రారెడ్డి, నారాయణవనం మండల కార్యదర్శి ముని శంకర్ పాల్గొన్నారు.

ఆధార్ క్యాంపు నిర్వహణ పరిశీలన

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: ఈనెల 19వ తేదీ నుండి 22 వరకు నిర్వహిస్తున్న ప్రత్యేక ఆధార్ క్యాంపులో భాగంగా బుధవారం నిర్వహించిన ఆధార్ క్యాంపును ఎంపిడివో గిడ్డయ్య సందర్శించారు. స్థానిక జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఈ ఆధార్



సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎంపిడివో

క్యాంపులో విద్యార్థులకు పుట్టిన తేదీ, అడ్రసు, చిన్నచిన్న తప్పులు వున్నా వాటిని సరైన ఆధారాలతో సరిదిద్దుతున్నామని ఎంపీడిఓ గిడ్డయ్య తెలిపారు. ముఖ్యంగా మండలంలోని విద్యార్థులు ఈ ఆధార్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటికే రెండు వందలకు పైగా విద్యార్థుల ఆధార్ కార్డుల్లో సవరణలు చేశామన్నారు. మరో రెండు రోజులే గడువు వున్నందున త్వరగా పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర రెడ్డికి సూచించారు. ఈ సందర్భంలో ఏఓ సతీష్ కుమార్, ఈఓపిఆర్‌డి సోమశేఖర్ రెడ్డి, డిజిటల్ అసిస్టెంట్‌లు విజయ్ సుధాకర్, వికాస్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులు పుస్తక పఠనం అలవరుచుకోవాలి: డివైఈవో



బహుమతులు పొందిన విద్యార్థులు

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవరుచుకోవాలని డివైఈవో ప్రభాకర్ రాజు పేర్కొన్నారు. నారాయణవనం మండల కేంద్రంలో బుధవారం గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు ప్రభాకర్ రాజు మాట్లాడుతూ స్థానిక గ్రంథాలయాన్ని సందర్శించి విజ్ఞానాన్ని పెంచే పుస్తకాలను చదవడం అలవర్చుకోవాలని సూచించారు. విజ్ఞానాన్ని పెంచుకుంటే వ్యక్తిత్వ వికాసం పొంది ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని తెలిపారు. విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీలలలో గెలుపొందిన వారికి డివైఈఓ ప్రభాకర్ రాజు బహుమతులు అందించారు. అనంతరం గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలో ఏర్పాటుచేసిన పుస్తకాలను, దినపత్రికలను విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపకులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయులు ప్రభాకర్‌నాయుడు, గ్రంథాలయ శాఖ అధికారి జీవన్, తిరుమలేశు, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ కు అంతరాయం కల్గిస్తే చర్యలు: సీఐ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవని గూడూరు పట్టణ సీఐ శేఖర్ బాబు హెచ్చ రించారు. గూడూరు పట్టణంలో పోలీసు, పురపాలక శాఖ అధికారులు, సిబ్బంది ట్రాఫిక్ పై బుధవారం అవగాహన కల్పించారు. స్థానిక రైల్వే స్టేషన్ నుండి పాత బస్టాండు,



ట్రాఫిక్‌పై అవగాహన కల్పిస్తున్న సీఐ శేఖర్‌బాబు

ఆస్పత్రి రోడ్డు, ఐసిఎస్ రోడ్డు తదితర ప్రాంతాల్లో ర్యాలీగా వెళ్లి ట్రాఫిక్ కు అడ్డుగా ఉన్న వాహనాలు గుర్తించి చోదకులను హెచ్చరించి అవగాహన కలిపించారు. రహదారులపై వ్యాపారాలు చేసే వారిని గుర్తించి బండ్లు వంటివి వాహన రాకపోకలకు అంతరాయం లేకుండా ఉండేలా చూడాలన్నారు. పలు దుకాణాల వద్దకు వెళ్లి యజమానులకు సూచనలిచ్చారు. సీఐ శేఖర్ బాబు మాట్లాడుతూ ఎవరైనా ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, పోలీసులు, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గుడూరు పట్టణంలోని గమళ్ల పాలెం ఓం శ్రీ సాయిరాం వృద్ధాశ్రమంలో మయూరి శ్యామ్‌యాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదన్నారు. ప్రతి ఒక్కరూ సేవా దృకృథం అలవరుచుకోవాలన్నారు. యువత సేవా కార్యక్రమాలు వైపు దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో సతీమణి మహేశ్వరి, ఉష ఆశ్రమ నిర్వాహకురాలు కళ్యాణి , రమేష్ పాల్గొన్నారు.

బాలికలకు రబ్బీ కోచింగ్ శిక్షణ

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నుండి 22వ తేదీ వరకు నిర్వహించే రాష్ట్రస్థాయి రబ్బీ పోటీలకు హాజరైన మండల 17 చిత్తూరు జిల్లా జట్టుకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా బుచ్చినాయుడు కండ్రిగ టిడిపి మండల అధ్యక్షుడు సుధాకర్ నాయుడు చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధాకర్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలకు బుచ్చినాయుడు కండ్రిగ బాలికలు వుండడం విశేషం అన్నారు. వారికి తన వంతు సహాయం చేస్తానని ఆయన తెలిపారు. చిత్తూరు జిల్లా క్రీడాకారులందరికీ అభినందనలు తెలిపారు. ఇక్కడ పాల్గొనే క్రీడాకారులు కాకినాడలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు హాజరవుతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రవీంద్రనాథ్, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు ధనంజయలు, విద్యా కమిటీ ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్ చంగయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు కిషోర్, మస్తాన్ కుమార్ పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన



ఉచిత మెగా వైద్యశిబిరంలో చికిత్స అందిస్తున్న వైద్యులు

ప్రజాశక్తి-రామచంద్రాపురం: మండల పరిధిలోని సి రామాపురం గ్రామంలో 63 వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలలో భాగంగా సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. బుధవారం ఈ వైద్య శిబిరాన్ని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ యం. నిరంజన్ బాబు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిరంజన్ బాబు మాట్లాడుతూ ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండలన్నారు. ఈ వైద్య శిబిరంలో కణశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నరాజు, ఫార్మా డి కో ఆర్డినేటర్ జ్యోతి బసిని పాల్గొని 120 మందుకి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. అనంతరం టిటిడి చీఫ్ ఫార్మసీ ఆఫీసర్ డాక్టర్ కెవి గోపినాథ్ మాట్లాడుతూ అధిక మోతాదులో మందులు వాడితే భవిష్యత్తులో వాటి పరిణామం తీవ్రంగా ఉంటుందని వివిధ అవయవాల మీద తీవ్ర ప్రభావం చూపు తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి -రామచంద్రాపురం: మండలంలోని కమ్మ కండ్రిగ చేకూరి నాగమనాయుడు ఎర్రముల ఉన్నత పాఠశాలలో 9, 10 వ తరగతి, ఇంటర్ విద్యార్థులకు సందాషిని ఫౌండేషన్ ఆర్థిక సౌజన్యంతో సొసైటీ ఫర్ సోషల్ సర్వీస్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం విద్యాసామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ జయవేలు ఎంపీడీవో కార్యాలయ ఏఓ చంద్రశేఖర్ హాజరయ్యారు.

మత్తుకు బానిస కావద్దు : మాజీ విసి

ప్రజాశక్తి - క్యాంపస్ : 'మత్తుకు బానిస కావద్దు.. జీవితాన్ని నాశనం చేసుకోవద్దు..' అని ఎస్వీయూ మాజీ విసి, సామాజికశాస్త్ర విభాగాధిపతి ఆచార్య జానకి రామయ్య పిలుపునిచ్చారు. ఎస్వీయూ సామాజికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఫీల్డ్ ప్రాజెక్టు లో భాగంగా తిరుపతి సమీపంలోని రంగంపేట గ్రామంలో 10 రోజులపాటు విద్యార్థులకు వివిధ కార్యక్రమాలలో నిర్వహించి గ్రామంలోని ప్రజలకు అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అధ్యాపకులకు ఫీల్డ్ వర్క్ కు సంబంధించి ప్రత్యేకమైన బస్సును ఏర్పాటు చేసి రంగంపేట గ్రామానికి పంపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉద్దేశించి ఆచార్య జానకి రామయ్య మాట్లాడుతూ విద్యార్థులు సమాజం లోని మత్తు పదార్థాలకు బానిసలు అయ్యే యువతకు అవగాహన అయ్యేవిధంగా ర్యాలీ ఇతర సామాజిక అంశాలపై భద్రతను గురించి వివరించాలన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి: కమిషనర్



మాట్లాడుతున్న కమిషనర్ వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : చిరు వ్యాపారులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ అన్నవరపు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గూడూరు మున్సిపల్ కార్యాలయంలో డిజిటల్ ఫైనాన్స్, ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం, క్యూఆర్ కోడ్ వంటి వాటిపై వీధి వ్యాపారులకు అవగాహన కల్పించాలని కమిషనర్ సూచించారు. స్వానిధి, స్వాభిమాన్‌ల గురించి వివరిస్తూ పిఎం స్వనిధి పథకం కింద మొదటి విడతలో పది వేల రూపాయలు మాత్రమే లోన్ వస్తుందని ఎవరూ లోన్ తీసుకోకుండా వుండొద్దని తరువాత 20, 50 వేల రూపాయలు ఇలా విడతలు వారీగా తిరిగి చెల్లిస్తే లోను తీరిపోతుందన్నారు. ప్రతి ఒక్కరూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఏపీజీబి డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ గురుస్వామి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ జనధన్ యోజన, పిఎం సురక్ష బీమా యోజన, పిఎం జీవన్ జ్యోతి బీమా యోజన వంటి స్కీమ్ లలో ప్రతి ఒక్కరూ చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిటీ మిషన్ మేనేజర్ పెంచలయ్య, చందన, పాల్గొన్నారు.

ఘనంగా బాలల హక్కుల వారోత్సవాలు

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: కెవిబి పురం మండలంలోని ఏపీ మోడల్ స్కూలులో బుధవారం ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రగతి సంస్థ డైరెక్టర్ కెవి రమణ మాట్లాడుతూ నవంబర్ 14 న జాతీయ బాలల దినోత్సవం మొదలుకొని నవంబర్ 20 న అంతర్జాతీయ బాలల దినోత్సవం వరకు వారం రోజుల పాటు బాలల హక్కుల పరిరక్షణ వారోత్సవాలు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగం బాలలకు ఎలాంటి హక్కులు ఇచ్చింది, ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ బాలల హక్కుల ఒడంబడిక ద్వారా ఎలాంటి హక్కులు ప్రాప్తించాయి అనే అంశాలపై వివరించారు. ఇటీవల కాలంలో పిల్లలపై జరుగుతున్న లైంగిక దాడుల గురించి, బాల్యవివాహాల గురించి ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. అనంతరం వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ శ్రీకాళహస్తి కోఆర్డినేటర్ ప్రభాకర్, రేణిగుంట కో ఆర్డినేటర్ జయలక్ష్మి, ఏపీ మోడల్ స్కూల్ టీచర్స్, , దళిత నాయకుడు చందమాకుల కోటయ్య, ప్రగతి సంస్థ సిబ్బంది రామచంద్ర విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుపతి(మంగళం): సమాజంలో బాలురు ఉన్నత స్థానం చేరుకోవాలంటే మంచి క్రమశిక్షణ అవసరమని జిల్లా రవాణా శాఖ అధికారి మురళీమోహన్ సూచించారు. బుధవారం మంగళం ప్రభుత్వ బాలుర గృహం, బాలుర పరిశీలన గృహం, బాలుర ప్రత్యేక గృహం లో బాలల హక్కుల వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి మురళీ మోహన్ అతిథిగా హాజరయ్యారు. చిత్తూరు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్‌పర్సన్ ఎం. వసంత మాట్లాడుతూ సమాజంలో మంచి పౌరులుగా బాలురు ఎదగాలని, అందుకు అవసరమైన వాతావరణాన్ని గృహాలలో కల్పిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా గృహాలలో ఉన్న బాలురకు చెస్, క్యారమ్స్, వాలీబాల్ క్రీడలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, జె జె బి సభ్యులు మంజుల, నారాయణరెడ్డి, గృహం పర్యవేక్షణాధికారులు షణ్ముఖరావు, త్రినాధ రావు, శరత్ బాబు, ప్రాంతీయ పరివీక్షణ తనిఖీ అధికారి సుదర్శన రెడ్డి, చైల్డ్ వెల్ఫేర్ అధికారులు మోహన్ బాబు, లక్ష్మీపతి, సూపరింటెండెంట్ శ్రీధర్ పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : బాల్య వివాహాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పుత్తూరు ఏఎస్ఐ పొన్నుస్వామి తెలిపారు. పిల్లల హక్కుల వారోత్సవాలు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం సామాజిక దురాచారాలపై సమాజంపై బాలలు బాలికలు అవగాహన పెంచుకోవాలని సూచించారు. పుత్తూరు మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో బాలల దినోత్సవాలను ఘనంగా నిర్వహించి ప్రాజెక్టు స్థాయిలో పుత్తూరు వడమాల పేట మండలంలోని అంగన్వాడి కార్యకర్తలకు పుత్తూరు పోలీసుల సహకారంతో బాల్య వివాహాల పై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా ఏఎస్ఐ పొన్ను స్వామి, రోజా రమణి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ చైల్డ్ హెల్ప్ లైన్1098 ఉమెన్ హెల్ప్ లైన్181 గురించి అవగాహన కల్పించారు. ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్ , బిసి వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థులకు సూపరువైజరు సంధ్య అవగాహన కల్పించారు. మెయిన్ స్కూల్ గేట్ పుత్తూరు జడ్పీ హైస్కూల్ పాఠశాలల్లో విద్యార్థులకు పిల్లల హక్కులపై, బాల్యవివాహాలను నిరోధించాల్సిన అవశ్యకత గురించి, సమాజం పట్ల అవగాహన తెచ్చుకోవాల్సిన అవసరం గురించి ఐసిడిఎస్ సూపరువైజర్లు బి గీతాంజలి, సంధ్య అవగాహన కల్పించారు. అనంతరం పిల్లలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు సరోజ , సుగుణ, కవిత, ఈశ్వరి, మహిళా సంరక్షణ కార్యదర్శి రాధ పాల్గొన్నారు.

కోసలనగరాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయండి: ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భానుప్రకాష్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గం కోసల నగరంలో ఏపీఐఐసి 2,500 ఎకరాలు సేకరించామని 10 సంవత్సరాల నుండి ఒక్క పరిశ్రమ రాలేదని, ఈ ప్రాంతం చెన్నైకు దగ్గరగా ఉండడం, 2 హైవే లు ఉండడం, ఎయిర్‌పోర్ట్, పోర్ట్ అందుబాటులో ఉండడంతో పరిశ్రమలు స్థాపనకు అనుకూలంగా వుందని ప్రభుత్వం ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని శాసనసభ సమావేశాలు సందర్భంగా బుధవారం జీరో అవర్‌లో ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ కోరారు. ఈ ప్రాంత అభివృద్ధికి, యువతకు ఉద్యోగాల కల్పనపై దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ కోరారు.

'కల్కి ఆశ్రమాన్ని కూల్చివేయాలి'

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలంలో పేదల భూము లను దౌర్జన్యంగా లాక్కొని నిర్మించిన కల్కి ఆశ్రమాన్ని కూల్చివేసి పేదల భూములను వెనక్కు ఇవ్వాలని హేతువాద సంఘం నాయకులు వెంకట సుబ్బయ్య జిల్లా ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్కి ఆశ్రమం అక్రమ నిర్మాణంపై ఇప్పటికే కోర్టులలో కేసులు జరుగుతున్నాయన్నారు. తాజాగా కల్కి ఆశ్రమ నిర్మాణంపై కోర్టు నుండి ప్రభుత్వం కౌంటర్ పిటిషన్ దాఖలు చేయాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. గత 20 ఏళ్లుగా పేదల పక్షాన నిలుబడి పోరాడుతున్నామన్నారు. ప్రభుత్వా అనుమతులు తీసుకోకుండా దౌర్జన్యంగా భూములు లాక్కొని కల్కి ఆశ్రమాన్ని నిర్మించి స్థానికంగా ఉన్న పేదలను ఇబ్బందుల్లోకి నెట్టారని వాపోయారు. ఈ సమావేశంలో రాజేశ్వరి పాల్గొన్నారు.

టెన్తు పరీక్షల ఫీజు గడువు పొడిగింపు

ప్రజాశక్తి- రామచంద్రాపురం: 2024-25 విద్య సంవత్సరంలో పదవ తరగతి రెగ్యులర్, ఒన్స్ ఫెయిల్ అయిన విద్యార్థుల సామూహిక పరీక్ష ఫీజులు చెల్లించటానికి ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ ఈ నెల 26వ తేదీ వరకు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ప్రధానోపాధ్యాయుల కు గడువు పెంచినట్లు ప్రభుత్వ పరీక్షల జిల్లా అసిస్టెంట్ కమిషనర్ గురుస్వామి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 50 రూపాయల అపరాధ రుసుం తో ఈ నెల 27 నుంచి డిసెంబర్ 2 వరకు ,200 రూపాయల అపరాధంతో డిసెంబర్ 3 వ తేది నుంచి 9 వ తేదీ వరకు చెల్లించవచ్చని తెలిపారు.

టిడిపి కార్యకర్తకు పరామర్శ




టిడిపి కార్యకర్తను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సతీమణి సుధారెడ్డి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పరిధి తిరుమల నగర్ గ్రామ పంచాయతీ తుడా క్వార్టర్స్ లో బుధవారం చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి స్థానిక టిడిపి కార్యకర్త లంకిపల్లి ఢిల్లీబాబును పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న ఢిల్లీ బాబు ఆరోగ్య యోగ క్షేమాలను సుధారెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల నగర్ టిడిపి కమిటీ అధ్యక్షులు గోవింద రాజులు, కార్యదర్శి చెన్నరాయప్ప, ఈశ్వరయ్య, రూరల్ మండల టిడిపి కార్యదర్శి గోపీనాథ్, మీడియా కోఆర్డినేటర్ భాస్కర్ రెడ్డి, సురేష్, అల్లాబాషా, రామకృష్ణ, జనార్ధన్, రాధాకృష్ణ, జ్యోతికృష్ణ పాల్గొన్నారు.

మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

ప్రజాశక్తి -రామచంద్రాపురం (చంద్రగిరి): ఎన్నో ఏళ్లుగా రాయలపురం పంచాయతీ వెంకటంపేట ప్రజలను పట్టిపీడిస్తున్న మురుగు నీటి సమస్యకు ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాలతో శాశ్వత పరిష్కారం లభించింది. ఈ నేపథ్యంలో బుధవారం అధికారులు వెంకటంపేట, రాయలపురం గ్రామాలను పరిశీలించి వెంకటంపేట, రాయలపురం గ్రామాల మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. దళిత గ్రామాలైన వెంకటంపేట, రాయలపురం గ్రామాలను జాతీయ రహదారి, ఇరిగేషన్, ఆర్ డబ్లు ఎస్, రెవెన్యూ అధికారులతో కలసి చంద్రగిరి అభివృద్ధి కమిటీ సభ్యులు పరిశీలించారు. త్వరలో వెంకటంపేట, రాయలపురం గ్రామాల మురికినీటి సమస్య కు వీరు శాశ్వత పరిష్కారం చూపనున్నారు. అధికారులు, చంద్రగిరి అభివృద్ధి కమిటీ సభ్యులు జెడ్పీటీసీ మాజీ సభ్యులు వీరంగారి రమేష్ రెడ్డి, రాజులువినోద్ రెడ్డి, గోపి, ఎల్లప్పరెడ్డి లు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ తిరుపతి జిల్లా అధ్యక్షుడిగా రామచంద్రారెడ్డి



ప్రజాశక్తి -కోట : ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ తిరుపతి జిల్లా అధ్యక్షునిగా గండవరం రామచంద్రారెడ్డిని నియమించినట్లు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర ప్రసిడెంట్ సూర్యనారాయణ తెలిపారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రసిడెంట్ సూర్య నారాయణ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్లో తిరుపతి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అవినీతి రహిత సమాజ స్థాపనే ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ముఖ్య ఉద్దేశ మన్నారు. అన్ని రంగాలు అవినీతిలో కూరుకుపోయాయని, వాటిని ప్రక్షాళన చేయడమే ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ లక్ష్యం అన్నారు. ఎక్కడ అవినీతి జరిగినా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం నూతన హ్యూమన్ రైట్స్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ అవినీతి రహిత సమాజ స్థాపనే ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కమిటీ ఉద్దేశమని, భావితరాలకు మానవ హక్కులు, వాటికి భంగం కలిగితే తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. మానవ హక్కులకు భంగం కలిగితే వారి వెంట నిలబడి వారికి న్యాయం చేస్తామని తెలిపారు. ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కమిటీ తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానన్నారు. పోరాటంతోనే హక్కుల సాధన సాధ్యమన్నారు. మానవ హక్కులపై ప్రజలకు, యువత, మహిళలు, విద్యార్థులకు చైతన్యం చేస్తానన్నారు. గండవరం రామచంద్రారెడ్డి నియామకం పట్ల పలువురు నేతలు, అధికారులు, బంధువులు అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే కృషితోనే స్థానికులకు దర్శనం: జనసేన

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కృషితోనే స్థానికులకు తిరుమల దర్శన సౌకర్యం కలిగిందని జనసేన నాయకులు నెల వాయి మురళికృష్ణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానికులకు దర్శనం సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు కృషితోనే కల్పించారన్నారు. వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం శ్రీవారి దర్శన టికెట్స్ ను అమ్ముకోవడానికి స్థానికులకు దర్శనాలను రద్దు చేసిందని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానికులకు నెల నెలా శ్రీవారి దర్శనం పునరుద్ధరించాలని సిఎం చంద్రబాబు నాయుడు కు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు తిరుపతి ఎమ్మెల్యే వినతి పత్రాలు ఇచ్చారని ఆయన తెలిపారు. టిటిడి పాలకమండలి తొలి సమావేశంలోనే ఆ వినతి అమలుకు నిర్ణయం తీసుకోవడం పట్ల తిరుపతి ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పంట బీమాను సద్వినియోగం చేసుకోవాలి: ఏవో

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: పంటల బీమాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో ఖాదర్ బాష సూచించారు. పొలం పిలుస్తోంది కార్యక్ర మంలో భాగంగా బుధవారం కూరపర్తివారిపల్లి, కోటకాడపల్లి పంచాయతీల్లో రైతులతో సమావేశం



రైతుల సమావేశంలో మాట్లాడుతున్న ఏవో ఖాదర్‌బాషా

నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతుల పొలంలో మట్టి నమూనా సేకరించి, భూసార పరీక్షలు చేయించుకొని తగిన మోతాదులో ఎరువులు వాడటం వల్ల రైతుకు ఖర్చులు తగ్గుతాయని పేర్కొన్నారు. రబి 2024- 25 సీజన్‌కు పంట ఇన్సూరెన్స్‌కు సంబంధించి వరికి ప్రీమియం రూ.630ను డిసెంబర్ 31, వేరుశనగకు రూ. 450 డిసెంబర్ 15లోగా ప్రీమియం చెల్లించాలన్నారు. సిఎస్సి సెంటర్లో రైతులు క్రాఫ్ ఇన్సూరెన్స్ నమోదు చేసుకోవాలన్నారు. ఉలవలు, వేరుశనగ పంట పొలాలను పరిశీలించారు. గ్రామ సభలో నిర్వహించి పంట పొలాలలో రైతులు పాటించాల్సిన మెళుకువలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు సేవా సిబ్బంది పాల్గొన్నారు.

బుచ్చినాయుడు కండ్రిగ: 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో భాగంగా బుధవారం బుచ్చినాయుడు కండ్రిగ పంచాయతీల్లో రైతులతో అగ్రికల్చర్ అధికారిణి భారతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతుల పొలంలో మట్టి నమూనా సేకరించి, భూసార పరీక్షలు చేయించుకొని తగిన మోతాదులో ఎరువులు వాడటం వల్ల రైతుకు ఖర్చులు తగ్గుతాయని పేర్కొన్నారు. రబీ 2024- 25 సీజనకు పంటల బీమాకు సంబంధించి వివరించారు. ఉలవలు, వేరుశనగ పంట పొలాలను పరిశీలించారు. గ్రామ సభలో నిర్వహించి పంట పొలాలలో రైతులు పాటించాల్సిన మెళుకువలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు సేవా సిబ్బంది పాల్గొన్నారు.

పిచ్చాటూరు: వ్యవసాయ పరిశోధనా స్థానాల నుండి విడుదలైన నూతన రకాలను సాగు చేయటం ద్వారా మంచి దిగుబడులు సాధ్యం అని పిచ్చాటూరు మండలం కరూరు, అడవి కోడియంబేడు గ్రామంలో బుధవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం రాస్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు ఎస్ శ్రీనివాసులు, మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు అధిక దిగుబడుల సాగుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టరు ఎస్ శ్రీనివాసులు, సీనియర్ శాస్త్రవేత్త హెడ్, శాస్త్రవేత్తలు దివ్య, రాము కుమార్, మండల వ్యవసాయాధికారి సంజీవ రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శివ ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ పేర్కొన్నారు. గ్రంథా ల య వారోత్సవాల సంద ర్భంగా




అతిథులను సన్మానిస్తున్న దృశ్యం

ఎస్‌కేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం గెస్ట్ లెక్చరర్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా గీతాంజలి ఇంజనీరింగ్ కాలేజ్ నెల్లూరు చీఫ్ లైబ్రరీ శ్రీధర్, లైబ్రరీ రిసోర్సెస్ అండ్ సర్వీసెస్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శివ ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ , గ్రంథాలయ అధ్యాపకులు డాక్టర్ విజయ మహేష్ , కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నాయుడుపేట : గ్రంథాలయ వారోత్సవాలు చివరి రోజు సందర్భంగా బుధవారం నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని గ్రంథాలయంలో అనేక పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. లైబ్రేరియన్ ఎస్‌కే అతావుల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వ్యాసరచన, క్విజ్, ముగ్గుల పోటీ నిర్వహించి గెలుపొందిన వారికి నాయుడుపేట ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయల చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్ సాయిరాం, బాషా స్కూల్ ప్రిన్సిపల్ హమీద్, విజన్ స్కూల్ ఉపాధ్యాయులు,జడ్పీ బాయ్స్ హై స్కూల్, విజన్ స్కూల్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, బాష స్కూల్ విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

భూ కబ్జాపై చర్యలు తీసుకోవాలి: రాజేశ్వరరావు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి రూరల్ మండలం గాంధీపురం పంచాయతీ సర్వే నంబర్ 17లో తాను 140 అంకణాలను కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నానని, ఈ స్థలంలో బతుకుతెరువు నిమిత్తం యశోద చేనేత మగ్గాలను ఏర్పాటు చేసుకొని వ్యాపారం చేసుకోవడానికి అగ్రిమెంట్ పొంది ఇప్పుడు భూమినే కబ్జా చేయడానికి యత్నిస్తోందని ఆమెపై చర్యలు తీసుకోవాలని భూ యజమాని రాజేశ్వరరావు కోరారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 20 నెలల కాలంగా అగ్రిమెంట్ ప్రకారం కుదుర్చుకున్న పదివేల రూపాయల బాడుగను చెల్లించకపోగా దౌర్జన్యంగా వ్యవహరిస్తూ పరుష పదజాలంతో దూషిస్తోందన్నారు. న్యాయం చేయాల్సిన పోలీసులను ఆశ్రయించగా వారు యశోదకు మద్దతిస్తున్నారన్నారు. తన స్థలంలో బాడుగ ఇవ్వకుండా చేనేత వస్త్రాలను అమ్ముకుంటున్న యశోదకు తన బిడ్డల చదువుకు డబ్బులు అవసరమని అడిగితే



మాట్లాడుతున్న బాధితుడు

ఆలోచించకుండా ఆరు లక్షల రూపాయలను ఇచ్చామన్నారు. ఇందుకుగా ష్యూరిటీ కింద చెక్కులను ఆమె తమకు ఇచ్చిందన్నారు. అయితే ఈ ఏడాది మార్చిలో చెక్కులను అకౌంట్లో జమ చేయగా అవి బౌన్స్ అయ్యాయన్నారు. సమాజంలో గౌరవప్రదంగా బతుకుతున్న తమను మీడియా ముందుకు వచ్చి తప్పుడు సమాచారాలు ఇస్తూ రోడ్డుకు లాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. యశోదకు సంబంధించిన వస్తువులను తమ స్థలం నుండి తీసుకెళ్లాలని కోరినా ఆమె నిరాకరిస్తోందని, ఇదే విషయాన్ని పోలీసులకు చెబితే వారు తగిన సహకారాన్ని అందించకపోవడం బాధాకరమన్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు చిన్నం పెంచలయ్య పాల్గొన్నారు.

'పాఠశాలల పని గంటల పెంపు అన్యాయం'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : ప్రభుత్వ పాఠశాలల పనిగంటలు పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న అశాస్త్రీయ నిర్ణయం అన్యాయం..అసంబద్ధమని ఏపీటీఎఫ్ నాయకులు మండి పడ్డారు. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా బుధవారం నిరసన తెలిపారు. ఏపీటీఎఫ్ తిరుపతి జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు బి. మురళీకృష్ణ, బి. బాలసుబ్రమణ్యంలు సంయుక్తంగా విమర్శించారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన

ప్రజాశక్తి - క్యాంపస్ : వాహనాల వినియోగం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీని బుధవారం నిర్వహించారు. తిరుపతిలోని ఇస్కాన్ టెంపుల్ స్టేడియంలో ఈ-బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఇ-వాహనాల వినియోగం మరియు పర్యావరణ పరిరక్షణపై ఎన్‌సిసి క్యాడెట్‌లకు అవగాహన కల్పించే లక్ష్యంతో జరిగిన కార్యక్రమం నిర్వహించినట్లు తిరుపతి గ్రూప్ కమాండర్ (జిపి సిడిఆర్) కల్నల్ సతీందర్ దహియా పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల ప్రాముఖ్యత, పర్యావరణాన్ని పరిరక్షించడంలో వాటి పాత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమాన్ని మద్రాస్ సపర్స్ వారు ఆలోచనాత్మకంగా ప్లాన్ చేసి హోస్ట్ చేశారని అన్నారు. 9 మహర్‌కు చెందిన కల్నల్ ప్రేమ్ చంద్ రిటైర్డ్ తో సహ పెద్ద సంఖ్యలో మాజీ సైనికులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. స్నేహ స్ఫూర్తిని, స్థిరమైన అభ్యాసాల పట్ల నిబద్ధతను పంచుకున్నారు. ఈ ర్యాలీలో కర్బన ఉద్గారాలను తగ్గించడానికి, పర్యావరణ అనుకూల రవాణాను ప్రోత్సహించడానికి విస్తృత ప్రచారంలో భాగంగా ఇ-వాహనాలను ఉపయోగించడం వల్ల పర్యావరణ ప్రయోజనాల గురించి పరిచయం చేయబడిన ఎన్‌సిసి క్యాడెట్‌ల నుండి చురుకైన భాగస్వామ్యం కనిపించిందన్నారు. ఎన్‌సిసి క్యాడెట్‌లు, ఇఎస్‌ఎమ్‌లు పరస్పరం, అనుభవాలను పంచుకోవడానికి, సమాజ భావాన్ని పెంపొందించడానికి, పచ్చని భవిష్యత్తుకు దోహదపడే ఉద్దేశ్యాన్ని పంచుకోవడానికి ఈ ఈవెంట్ విలువైన అవకాశాన్ని అందించిందన్నారు. గ్రూప్ హెడ్‌క్వార్టర్స్ తిరుపతి అటువంటి కార్యక్రమాలను నిర్వహించడంలో అగ్రగామిగా కొనసాగుతోందని తెలిపారు. యువ క్యాడెట్‌లు, అనుభవజ్ఞులు ఇద్దరూ జ్ఞానాన్ని మార్పిడి చేసుకోవడానికి, ముఖ్యమైన సామాజిక



కారణాలపై కలిసి పని చేయడానికి ప్లాట్‌ఫారమ్‌లను కలిగి ఉన్నారని నిర్ధారిస్తుందన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం ద్వారా కాలుష్యాన్ని తగ్గించే సందర్భంలో స్థిరమైన పద్ధతులను అవలంబించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ ఈవెంట్ పర్యావరణం పట్ల మన బాధ్యతను గుర్తుచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ఓపెన్ గేటును పూడ్చిన జనసేన

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: పట్టణంలోని గిరిజన బాలికల హాస్టల్ ప్రహరీ గోడకు ఉన్న ఓ అనవసర గేటును జనసేన నేతలు బుధవారం పూడ్చి వేశారు. ఇటీవల జనసేన పార్టీ ఇన్‌ఛార్జి వినుత కోటా గిరిజన హాస్టల్ ను పరిశీలించినప్పుడు ప్రహరీ గోడ గేటు ఓపెన్ లో ఉండడాన్ని గుర్తించారు. దానివల్ల బయట నుండి ఆకతాయిలు, తాగుబోతులు వచ్చి ఇబ్బంది పెడుతున్నారని హాస్టల్ బాలికలు వినుత దృష్టికి తేవడంతో సొంత ఖర్చుతో కాంపౌండ్ వాల్ లో ఉన్న గేటును సిమెంట్ ఇటుకలతో మూసి వేయించారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : 57వ గ్రంథాలయ వారోత్సవాలు భాగంగా పుత్తూరు గ్రంథాలయంలో ముగింపు సమావేశవం గ్రంథాలయ అధికారి మీనా కుమారి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు తిరుమల రాజు, బాలసుబ్రహ్మణ్యం, మాట్లాడుతూ గ్రంథాలయంలో ఉన్న పుస్తకాల ద్వారా విద్యార్థులకు జ్ఞానాన్ని పెంచుతుందని, విద్యార్థులు తన భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలంటే క్రమశిక్షణ ముఖ్యం గ్రంథాలయాల్లో పుస్తక పఠనాల ద్వారా భవిష్యత్తును పెంపొందించుకోవచ్చని తెలిపారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. అనంతరం విశ్రాంతి ఉద్యోగిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరత్నమ్మ, గ్రంథాలయ సిబ్బంది సుజాత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జోనల్ క్రీడా పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మూడవ జోన్, బాలుర ఆరోవ జోనల్ స్థాయి క్రీడా పోటీలు స్థానిక ప్రిన్సిపాల్ అద్దూరి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించచారు. ఈ సందర్భంగా బుధవారం నిర్వహించిన ఈ క్రీడా పోటీలకు గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల నుండి 17 బాలుర గురుకుల పాఠశాలల నుండి 600 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడా పోటీలకు ముఖ్య అతిథులుగా గురుకులాల జాయింట్ సెక్రటరీ అకాడమిక్ టు మురళీకృష్ణ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ లు జయలక్ష్మి, జయ హాజరయ్యారు. మొట్టమొదటగా ఏర్పాటుచేసిన క్రీడా సభా వేదికపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథులు మురళీకృష్ణ, డి సి ఓ ల చేతుల మీదగా క్రీడాజ్యోతిని వెలిగించి విద్యార్థులచే మార్చ్ ఫాస్ట్, తదితర కార్యక్రమాలు ప్రారంభించిన అనంతరం విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ క్రీడా పోటీలను ఫిజికల్ డైరెక్టర్ జోనల్ అధికారి ఆదిశేషు, జోనల్ సమయాధికారి పద్మజ, స్థానిక



గురుకుల పాఠశాల పిడి రాజ్ కుమార్, పిఈటి రమణయ్య ఆధ్వర్యంలో మొదట అథ్లెటిక్స్‌ను ప్రారంభించారు. మొట్టమొదట పరుగు పందేలు 100, 200,400,రిలే,ట్రిపుల్ జంప్,షాట్ పుట్,డిస్కస్ త్రో,జావిలిన్ త్రో,తదితర లాంటి క్రీడలను నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయి క్రీడాకారులుగా ఎంపిక చేశారు. ప్రస్తుతం ఆయా విద్యార్థులు ఫైనల్ కు చేరుకున్నారు.అథ్లెటిక్స్ ఫైనల్ స్థాయి విజేతలకు ఫైనల్ గా గురువారం పోటీలను నిర్వహిస్తామని పీడీలు తెలిపారు. గురువారం, క్రీడాకారులకు గేమ్స్ పోటీలను నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ అకాడమిక్ మురళీకృష్ణ, ప్రకాశం, నెల్లూరు జయ ,జయలక్ష్మిలు స్థానిక ప్రిన్సిపాల్ అద్దూరి వెంకటేశ్వర్లు, ఎంపీపీ దాసరి అంజమ్మ, జెడ్పిటిసి దాసరి కోటయ్య, ఎంపీటీసీలు దారా సురేష్, షేక్ షంషుద్దీన్, ఎంఈఓ దారా మస్తానయ్య, లైబ్రేరియన్ విజయ్ కుమార్, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయ సిబ్బంది, పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.



బంగారు తిరుచ్చి వాహనంపై శ్రీరాముడు విహారం

ప్రజాశక్తి -చంద్రగిరి: పునర్వసు నక్షత్రం పురస్కరించుకుని శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీరాములు, హనుమంతులు బంగారు తిరుచ్చిపై ఆలయ నాలుగు మాడవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. బుధవారం సాయంత్రం శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీ రాములవారు ఉత్సవ విగ్రహాలను పీఠంపై అధిష్టింపజేసి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలు, వివిధ పుష్పాలతో విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు, భక్తుల నడుమ స్వామి అమ్మవార్ల ను బంగారు తిరుచిపై ఊరేగింపు నిర్వహించారు. భక్తులు ఊరేగింపు సందర్భంగా భక్తులు మొక్కులు తీర్చుకున్నారు భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలను టిటిడి అధికారులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏ ఈ ఓ యమ్ గోపీనాథ్, టెంపుల్ ఇనస్పెక్టర్ కిరణ్ కుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనంబట్టు ధన శేఖర్, కాలురు చెంగయ్య అర్చకులు నారాయణం శేషాచార్యులు స్వామి, రవి చంద్రన్ స్వామీ అధ్యాపక , డాక్టర్ ఉదయ్ తేజ స్వామీ పరిచారిక, ఘనాపాటి తిరువెంగడం స్వామీ పరిచారిక,సెక్యూరిటీ సిబ్బంది మంకు చిరంజీవి జమేధార్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.


న్యాయ కళాశాలల్లో అధిక ఫీజులు నియంత్రించండి : టీఎన్ఎస్ఎఫ్

ప్రజాశక్తి - క్యాంపస్ :

ఎస్వీయూ పరిధిలోని న్యాయ కళాశాలలో కన్వీనర్ కోటా కింద వసూలు చేసే అధిక ఫీజులు నియంత్రించాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామకృష్ణ నాయుడు డిమాండ్ చేశారు. బుధవారం ఎస్వీయూ ఉన్నతాధికారులకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లా కళాశాలలో ఏపీ లా సెట్ మొదటి కౌన్సెలింగ్ ద్వారా సీట్లను పొందిన కన్వీనర్ కోటాలో సీట్స్ పొందిన బార్ కౌన్సిలర్ ఆఫ్ ఇండియా రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ అనే పేరుతో విద్యార్థులకు కళాశాలలో అలాట్మెంట్ ఇవ్వకుండా భయభ్రాంతులకు గురి చేస్తూ అడ్మిషన్స్ పొందిన విద్యార్థులను తిరిగి వెనుకకు పంపిస్తున్నారన్నారు. ప్రతి లా కళాశాలలో కేవలం 10 శాతం కన్వీనర్ కోటా సీట్లను మాత్రమే తీసుకొని మిగతా 90 శాతం సీట్లను మేనేజ్మెంట్ కోట సీట్లుగా మార్చుకొని తమిళనాడు, కేరళ, ఇతర రాష్ట్రాల విద్యార్థుల నుంచి అధిక మొత్తంలో వేలకు వేలు లక్షల్లో సీట్లను అమ్ముకుంటున్నారన్నారు. కన్వీనర్ కోట ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు 15 వేలు అని, అయితే దానికి అదనంగా వసూలు చేస్తూ చేస్తున్నారు అందువల్ల కన్వీనర్ కోటలో సీట్లు పొందిన విద్యార్థులు చాలామంది నష్టపోతున్నారని తెలిపారు. అందువల్ల లా కళాశాలల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు శ్రీరామ్, బషీర్ రాజు గంగాధర్, , రామాంజనేయులు, గణేష్ లు పాల్గొన్నారు.

అద్దె ఇళ్లలో వున్న వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలో అద్దె, బాడుగ ఇళ్లల్లో ఉంటున్న లబ్ధిదారులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, ఎన్టీఆర్ కాలనీ కోనేటి పాలెం లో ఉంటున్న లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల చొప్పున మంజూరు చేయాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో పుత్తూరు ఆర్ ఐ కి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉదయ్ కుమార్, పుత్తూరు పట్టణ కార్యదర్శి డి. మహేష్ బుధవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నా పేదవారి బతుకులు మాత్రం మారలేదని, సొంత ఇంటి కల నెరవేరలేదని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో బాడుగలు కట్టలేకఅద్దె భవనాల్లో నే నివసిస్తున్నారని, ప్రభుత్వాలు మారుతున్నప్పుడల్లా అర్జీలు ఇస్తున్నా సొంత ఇల్లు మాత్రం మంజూరు కాలేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. గత ప్రభుత్వంలో పట్టాలిచ్చారుకానీ ప్రభుత్వ ఇంటి స్థలం మాత్రం చూపించలేదని తెలిపారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున ఇంటి స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ముఖ్యమంత్రిగా అదే హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల చొప్పున ఇస్తామని చెప్పారని, ఇంటి స్థలాలు కేటాయింపులు చంద్రబాబు ప్రభుత్వమే ఇసుక, ఇటుక, ఇనుము, కంకర తదితర సామగ్రి ధరలు పెరగడంతో తధనుగుణంగా ఐదు లక్షలకు పెంచి గృహ



నిర్మాణం పనులు మంజూరు చేయాలని కోరుతున్నామన్నారు. పేదలకు గ్రామంలో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున కేటాయించాలని, రోడ్లు, విద్యుత్ సౌకర్యాలు, తాగునీరు, డ్రైనేజ్ సదుపాయాలు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, మహిళలు పాల్గొన్నారు